ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 24.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా వాద్ నగర్ నుంచి వారణాసికి సేవా యాత్ర చేస్తున్న వారితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడాతారు.
2. శాంతి భద్రతలకు కలుగుతున్న ముప్పులను పరిష్కరించడంలో భద్రత మండలి అసమర్థత కనిపించడమే కాక సంస్కరణల ఆవశ్యకత తెలియజేస్తుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.
3. జీ20 సమావేశాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ అమెరికా అహ్వానించింది.
4. ఆసియ క్రీడల్లో పురుషుల స్కీట్ బృంద విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్న అనంతజీత్ సింగ్ నరుకా, భవతేజ్ సింగిల్, మీరాజ్ అహ్మద్ ఖాన్ లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.

------------------------------

**PM - SEVA YATRA**

సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా వాద్ నగర్ నుంచి వారణాసికి సేవా యాత్ర చేస్తున్న వారితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడాతారు. ఈ సమావేశం ద్వారా సేవా యాత్రికులు తమ అనుభవాలను ప్రధానమంత్రితో పంచుకునే అవకాశం కలుగుతుంది. వివిధ ప్రాంతాలలో యువతను సంఘటిత పరిచి సేవా కార్యక్రమాలలో పాల్గొనే విధంగా ప్రేరేపించడమే లక్ష్యంగా సేవా యాత్ర జరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా జీవితానికి గుర్తుగా సేవా సంకల్ప్ యాత్ర సెప్టెంబర్ 17న ప్రారంభమైంది. సేవా యాత్రికులు, గ్రామాలు, పట్టణాలు, తాలుకాలు,

జిల్లాలలో ప్రయాణించి ప్రజలు వివిధ కార్యక్రమాలలో పాల్గొనేలా మాట్లాడాతారు. ఈ ఒక్క మోటారు సైకిల్ యాత్ర మాత్రమే కాక ఒక సామాజిక కార్యక్రమం. ఈ కార్యక్రమం అక్టోబర్ 7 వరకు జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయాల్లోకి రాక మునుపు జీవితాన్ని ప్రారంభించిన వాద్ నగర్ నుంచి ప్రస్తుత లోక్ సభ సభ్యుడిగా ఉన్న వారణాసి నియోజికవర్గం వరకు రెండు వైపులా సేవా సంకల్ప్ యాత్ర జరుగుతుంది.

**NSD**

--------------------------------

**JAISHANKAR-UNSC**

ఐక్య రాజ్య సమితి భద్రత మండలి UNSC సంస్కరణలపై జరిగిన ఎల్ 69 సంప్రదింపుల మంత్రి వర్గ సమావేశానికి సెయింట్ లూయిస్ సహచరుడు హల్వా బాప్టిస్ట్ తో కలిసి మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సహ అధ్యక్షత వహించారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక మార్పుల వల్ల గ్లోబల్ సౌత్ తీవ్రంగా నష్టపోతుందని ఐక్య రాజ్య సమితి అంచనాలకు అనుగుణంగా వ్యవహరించడం లేదని జైశంకర్ మాట్లాడారు. సంఘర్షణలు, అంతర్జాతీయ శాంతి భద్రతలకు కలుగుతున్న ముప్పులను పరిష్కరించడంలో భద్రత మండలి అసమర్థత కనిపించడమే కాక సంస్కరణల ఆవశ్యకత తెలియజేస్తుందని అన్నారు. సంస్కరణలు మరింత ఆలస్యమైతే చారిత్రకంగా అన్యాయం జరిగినట్లేనని ఆయన ఉద్ఘాటించారు.

భద్రత మండలి సంస్కరణల కోసం L-69తో పాటు C-10 సభ్యులు కలిసి పని చేయాలని ఆయన అన్నారు. కాగా అభివృద్ధి చెందుతున్న దేశాల సమూహంతో కూడిన L-69 ఒక అంతర్జాతీయ ప్రాంతీయ కూటమి. ఇది భద్రత మండలిలో సమగ్రమైన తక్షణ సంస్కరణలను సాధించడంపై దృష్టి సారిస్తుంది. భద్రత మండలిపై ఉమ్మడి ఆఫ్రికన్ వైఖరిని సమర్థించడానికి ఏర్పాటు చేయబడినదే C-10 కూటమి.

**NSD**

--------------------------------

**INDIA-VESSEL ATTACK OMAN**

ఓమన్ తూర్పు తీరంలో వాణిజ్య నౌక బారత్ వస్తుండగా జరిగిన దాడిలో ఒకరు మరణించారు. 19 మంది భారతీయ పౌరులతో పాటు మొత్తం 27 మంది సురక్షితంగా బయటపడ్డారు. కాగా

MVCAPE వాణిజ్య నౌకపై నిన్న జరిగిన దాడిని భారత్ ఖండించింది. మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఓమన్ లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని సమిక్షిస్తుంది. భారత నావికులను సురక్షితంగా తిరిగి మన దేశానికి రప్పించేందుకు ఓమన్ అధికారులతో రాయబార కార్యాలయం సమన్వయం చేస్తుంది. ఓమన్ అధికారుల సహకారానికి మన విదేశాంగ శాఖ ధన్యవాదాలు తెలిపింది.ఆ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు జరగడం పట్ల భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ జల మార్గాలలో ఉద్రిక్త వాతావరణ తగ్గించి శాంతి నెలకొనేల చర్చలు జరగాలని మన దేశం పునరుద్ఘాటించింది. తక్షణం వాణిజ్య నౌకలు, పౌరుల మౌలిక వసతులపై దాడులు ఆగిపోవాలని అంతర్జాతీయ జలమార్గ రవాణాకు ఆంటకం కలగరాదని పరిస్థితి వీలైనంత త్వరగా పునరుద్ఘాటించాలని విదేశాంగ శాఖ కోరింది.

**NSD**

--------------------------------

**US – PUTIN**

మియామీలో డిసెంబర్ లో జరిగే జీ20 సమావేశాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ ను అమెరికా అహ్వానించిందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కొ రుబియో నిన్న న్యూయార్క్ లో తెలిపారు, ఐక్య రాజ్య సమతి సర్వసభ్య సమావేశాలు సందర్బంగా రష్టా విదేశాంగ మంత్రి సెర్గిలావ్రోతో సమావేశమైన కొద్దిసేపటికి రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడితో పాటు ఇతర ప్రపంచ నాయకులతో సమావేశమయ్యేందుకు ఇది మంచి అవకాశంగా తాము బావిస్తున్నామని రష్యా తమ అహ్వానాన్ని అంగీకరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ మద్య యుద్దం ఐదవ సంవత్సరంలోకి ప్రవేశించిన నేపథ్యంలో యుద్దాన్ని ముగించేందుకు పునరుద్ధరించిన ప్రయాత్నాల నేపథ్యంలో అమోరికా అహ్వానాన్ని పంపింది.

**NSD**

--------------------------------

**EC - ELECTORAL REVISION**

ఓటర్ల జాబితా సవరణతో సహా అన్ని నిర్ణయాలను ఏకగ్రీవంగా తీసుకున్నామని ఎన్నికల సంఘం తెలిపింది. గత కొన్ని నెలలుగా దేశ వ్యాప్తంగా అనేక నిర్ణయాలు తీసుకున్నామని, 40 నూతన కార్యక్రమాలు రూపొందించామని ప్రత్యేక సమగ్ర ఓటర్ సర్వేతో సహా అనేక కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఎన్నికల సంస్కరణలో భాగంగా జరుగుతున్నాయని ఎన్నికల సంఘం పేర్కొంది. సాధారణ సంస్థల్లో కూడా ఒక నిర్ణయం తీసుకునే ముందు బేధాభిప్రాయాలు ఉంటాయని తుది నిర్ణయం తీసుకునే ముందు సమగ్ర చర్చలు జరుగుతాయని కమిషన్ తెలిపింది. ఎన్నికల విధానాలపై కమిషన్ లోని ప్రతి ఒక్ అధికారికి సూచనలు సలహాలు చేసే అధికారం ఉందని, ఇటీవల బీహార్, కేరళం, తమిళనాడు, పుదుచ్చేరి, అస్సాం, వెస్ట్ బెంగాల్ లలో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించామని సంఘం పేర్కొంది.

**NSD**

-------------------------------

**ANDHRA-MoU**

కొత్త ఉడాన్ పథకం అమలుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర విమానయాన శాఖతో ఒక అవగాహన ఒప్పందానికి వచ్చింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పోరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు. పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విమానయాన శాఖకు చెందిన వివిధ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు మొత్తం 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ ఒప్పందాన్ని ఇప్పటివరకు చేసుకున్నాయి. వివిధ వాయు మార్గాలను కలుపుతూ విమానాయన రంగాన్ని బలోపేతం చేసేందుకు ఇప్పటివరకు వాయు మార్గాలు నోచుకోని ప్రాంతాలను కలిపే విధంగా కొత్త ఉడాన్ పథకం ఉంది. 2035-36 నాటికి 28 వేల 841 కోట్ల రూపాయాలతో 120 ప్రాంతాలలో నూతన విమానాశ్రయాలను రూపొందిస్తారు.

**NSD**

-------------------------------

**REV.ASIAN GAMES - PM**

పురుషుల స్కీట్ బృంద విభాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్న అనంతజీత్ సింగ్ నరుకా, భవతేజ్ సింగిల్, మీరాజ్ అహ్మద్ ఖాన్ లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. సమిష్ఠి కృషి సునిషిత దృష్టితో బృందం పతకం సాధించిందని మోదీ సామాజిక మాద్యమం ద్వారా కొనియాడారు. కాగా ఆసియా క్రిడల ఐదో రోజు భారత్ రోయింగ్, ఊషు, అథ్లెటిక్స్, షూటింగ్, కెనాయిస్ స్ప్రింట్ విభాగాలలో పతకాల అవకాశం భారత ఆటగాళ్లకు ఉంది.

**NSD**

-------------------------------

**PREZ-WISHES**

ఆసియా క్రీడాల్లో 49 కిలోల వెయిట్ లిఫ్టింగ్ మహిళల విభాగంలో రజత పతకాన్ని సాధించిన మీరాబాయి చానుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందనలు తెలిపారు. 28 సంవత్సరాల తర్వాత వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో చాను ఘనత సాధించిందని సామాజిక మాద్యమం ద్వారా ముర్ము తెలిపారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్ వెల్త్ క్రీడలలో ఇతర ప్రపంచ ఛాంపియన్ షిప్ లలో చాను ప్రయాణం యువతకు అథ్లెటిక్స్ విభాగంలో ఒక స్ఫూర్తిదాయకంగా ఉందని అన్నారు. పురుషుల సింగిల్స్ సాఫ్ట్ టెన్నీస్ విబాగంలో కాంస్య పతకాన్ని గెలుచుకున్న జైమీనాకు కుడా రాష్ట్రపతి శుబాకాంక్షలు తెలిపారు. ఈ విబాగంలో భారత్ మొట్టమొదటి సారి చారిత్రాత్మక ప్రతిభ కనబరిచిందన్నారు.

**NSD**

-------------------------

**PM - JAY MEENA**

మొట్టమొదటి సారి సాఫ్ట్ టెన్నిస్ బాల్ విభాగంలో భారత్ విజయాన్ని అందించిన జైమీనాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. దేశంలో ఈ క్రీడకు ఒక నూతన అధ్యాయాన్ని జైమీనా సృష్టించారని సామాజిక మాద్యమం ద్వారా మోదీ తెలిపారు.

**NSD**

-------------------------

**BCCI-SELECTION COMMITTEE CHAIRMAN**

పురుషుల సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎంపికకు అక్టోబర్ 4 వరకు సమయం ఉందని బీసీసీఐ

కార్యదర్శి దేవజిత్ సైకియా  అన్నారు. సెప్టెంబర్ 18తో పదవీ కాలం ముగిసిన ప్రస్తుతం బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగర్కార్ తన మూడు సంవత్సరాల పదవి కాలం అనంతరం కొనసాగేందుకు ఇష్టపడక పోవడంతో నూతన సెలక్టర్ ఎంపిక అనివార్యమైంది.

**NSD**

------------------------------

**SHUKLA MP-I 24.09.2026**

**PM - SEVA YATRA**

Prime Minister Narendra Modi will interact today via video conference with participants of Seva Yatra travelling from Vadnagar to Varanasi under Seva Sankalp Abhiyan. The interaction with the Prime Minister will give the Seva Yatris a chance to share their experiences from the journey, which is intended to connect youth participation and community service across the locations covered by the teams. The Seva Yatra began on September 17 and is part of the wider 'Seva Sankalp Abhiyan' to highlight PM Modi's 25 years of public life. The participants are travelling through towns, districts, talukas and villages, with the programme focusing on taking community service and public engagement activities to the grassroots. The journey is not limited to a motorcycle expedition, but is designed to bring together service, communication, youth participation, social welfare, cultural connect and community mobilisation at different locations along the route. Ten groups are undertaking the Vadnagar-to-Varanasi journey. The two-way motorcycle yatras between Vadnagar and Varanasi involve young participants travelling across multiple states, districts and villages. During the journey, the Seva Yatris have engaged with local communities and participated in service-oriented activities. These include cleanliness drives and interactions with beneficiaries and residents, as well as activities at schools, hospitals, nursing homes, and other community locations. The journey is scheduled to continue until October 7. The broader campaign was launched from Vadnagar on September 17 by Union Home Minister Amit Shah and Gujarat Chief Minister Bhupendra Patel, with the Vadnagar-to-Varanasi bike yatra being flagged off as part of the initiative. The wider motorcycle initiative includes journeys in both directions between Vadnagar, associated with PM Modi's early life, and Varanasi, his Lok Sabha constituency.

**BJP/PTI/IANS/0546**

**PM-SKEET MEDALS**

Prime Minister Narendra Modi has congratulated Anantjeet Singh Naruka, Bhavtegh Singh Gill and Mairaj Ahmad Khan on winning the Bronze Medal in the Men's Skeet Team event. Sharing a social media post, Mr Modi noted that their focus and teamwork have been exemplary. He also extended best wishes to them for their future endeavours.

**JAISHANKAR-UNSC**

External Affairs Minister Dr S Jaishankar co-chaired the L.69 Consultative Ministerial Interaction on UNSC reform, along with his Saint Lucian counterpart Alva Baptist. Addressing the meeting, Dr Jaishankar noted that the Global South is at the receiving end of the unprecedented changes that the world is undergoing, with the UN falling short of expectations. He also underlined the inability of the UN Security Council to address on-going conflicts and threats to international peace and security only highlight the urgency of reform. He stressed that continuing to delay reform perpetuates historical injustice. He said that the members of the L.69 and C.10 join forces to keep pushing for UNSC reform.

The L.69 Group of Developing Countries is a cross-regional coalition of developing nations focused on achieving comprehensive and urgent reform of the United Nations Security Council. The C-10 (Committee of Ten) is an African Union coalition of ten African countries created to champion the Common African Position on the United Nations Security Council.

**PRIYA/2151 HRS**

**SHUKLA MP-I 234.09.2026**

**INDIA-VESSEL ATTACK OMAN**

India has condemned the attack on the commercial vessel MV Cape Dao off the east coast of Oman yesterday. Ministry of External Affairs said, of the 20 Indian seafarers on board, 19 have been rescued, while one Indian national tragically lost his life. It offered deepest condolences to the family of the deceased. It said, the Indian Embassy in Oman is closely monitoring the situation and proactively coordinating with the Omani

authorities for early repatriation of the Indian seafarers. The Ministry thanked the Omani authorities for their support.

It said, the continuing incidents of attacks on commercial shipping in the region are deeply worrisome. New Delhi reiterated its call for dialogue and diplomacy to de-escalate tensions and enable early return of peace to the region. Ministry of External Affairs said, the targeting of commercial shipping, seafarers and civilian infrastructure in the region must end, and free and unimpeded navigation and commerce through the international waterways in the region must be restored at the earliest.

**CB/ANUPAM/0425**

**SJA NP-I 230.09.2026**

**BCCI-SELECTION COMMITTEE CHAIRMAN**

BCCI secretary Devajit Saikia has said the board has "sufficient time" till October 4, when the contract of the incumbent chairman of the selection committee, Ajit Agarkar, ends, and any decision on it would be taken after that. Agarkar had on September 18 conveyed to the BCCI that he does not wish to seek an extension to his three-year contract as the chairman of the Indian men's selection committee. "As far as Ajit Agarkar is concerned, his tenure is going to be over on 4th of October and we have sufficient time till 4th," Saikia told media. "We are going to take a decision regarding the vacant position which will be there after 4th of October. Once any decision is taken by BCCI, we will definitely announce it in public domain," he added.

**<><><>SJA/PTI/ 0133 HRS**

**US INVITED PUTIN TO G20**

The US has invited Russian President Vladimir Putin to the G20 Summit in Miami in December, Secretary of State Marco Rubio saidin New York on Wednesday. Rubio made these remarks shortly after meeting Russian Foreign Minister Sergey Lavrov on the sidelines of the UN General Assembly. “We think it’s an opportunity for him to engage not just with the president, but with other world leaders. We hope that’s an invitation he’ll accept,” Rubio told a press conference.

The US invitation comes against the backdrop of renewed efforts to

end the Russia-Ukraine war which is now in its fifth year.

**ANDHRA-MoU**

The Andhra Pradesh Government today signed a Memorandum of Understanding with the Ministry of Civil Aviation for implementation of the Modified UDAN Scheme in the State. The MoU was signed by the Managing Director of Andhra Pradesh Airports Development Corporation Limited on behalf of the State Government at a ceremony held in New Delhi. Union Civil Aviation Minister K. Ram Mohan Naidu was the Chief Guest. Minister of State for Civil Aviation Murlidhar Mohol, Civil Aviation Secretary Samir Kumar Sinha and Airports Authority of India Chairman Vipin Kumar also attended the event. Andhra Pradesh was among 21 States and Union Territories that signed MoUs under the scheme. The Modified UDAN Scheme aims to expand affordable air connectivity and strengthen aviation infrastructure in underserved and unserved regions. Approved for ten years from 2026-27 to 2035-36, the scheme has an outlay of 28,840 crore rupees. It targets 120 new destinations, four crore passengers, development of 100 airports from existing unserved airstrips, and 200 modern heliports and helipads. For Andhra Pradesh, the scheme provides opportunities to develop or revive eligible airports and airstrips, expand regional air services and develop heliport and water aerodrome infrastructure.

**EC - ELECTORAL REVISION**

The Election Commission has said that all the decisions including the Electoral roll revision were taken unanimously. The commision informed that it has taken numerous decisions, introduced around 40 new initiatives and undertaken many electoral reforms including Special Intensive Revision in the recent months across the country. The commision emphasized that difference in views and observations are a normal part of deliberation in any institution and it is a part of the decision-making process before taking a final decision. It said, every officer of the Commission is fully authorized to give his suggestions to the Commission for improving the electoral system. The Commission has recently successfully conducted major elections of Bihar, Kerala, Tamil Nadu, Puducherry, Assam and West Bengal and election-related exercises during this period.

The Election Commission said that all official orders, decisions and

administrative directions issued by the Commission carry full legal sanctions and follow established statutory procedures. It highlighted that the Commission's digital platforms, such as ECINet, operate under strict data security protocols to prevent unauthorized tampering and manipulation. The Election Commission said, it is fully committed to executing its constitutional duties with complete integrity.

**PREZ-WISHES**

President Droupadi Murmu has congratulated Mirabai Chanu on winning the Silver Medal in the Women's 49 kg Weightlifting event at the Asian Games. In a social media post, the President said that Ms Chanu's achievement brings the country a weightlifting medal at the Asian Games after 28 years. She added that with medals at several prestigious international tournaments including the Olympics, Asian Games, Commonwealth Games and World Championships, Ms Chanu's journey stands as an inspiration to the younger generation of athletes.

The President also extended best wishes to Jay Meena on securing the Bronze Medal in Men's Singles Soft Tennis event at the Asian Games 2026. The President said that this historic performance has earned India its first-ever medal in this discipline at the Games. She added that this achievement will inspire young athletes to pursue the sport and aim higher. The President wished that he continues to achieve greater success and bring glory to the nation.

**DEFENCE MINISTRY-CONTRACT**

The Defence Ministry has signed a contract of over 810 crore rupees with Bharat Dynamics Limited (BDL) for the procurement of 160 Satellite Smart Anti Airfield Weapons (SAT-SAAW) along with associated equipment for Indian Air Force (IAF). The contract was signed in the presence of Defence Secretary Rajesh Kumar Singh in New Delhi today. The delivery of SAT-SAAW is scheduled between 2027-2028 and 2028-2029.

SAT-SAAW is an air-to-ground precision guided glide bomb which can be launched from platforms like Jaguar, Hawk and Su-30 MKI, and has the capability to neutralise enemy airfields from a long stand-off range. Indigenously designed and developed by DRDO, the system will have an indigenous content of 60 per cent along with indigenisation of sub-systems like Initial Measurement Unit, Long Impact Delay Fuse and Twin Store

Carrier to further boost self-reliance in defence.

The Defence Ministry said that its induction will enhance the operational capability of IAF to continue their unhindered operations and strengthen defence preparedness of the country.

**ANDHRA-TRAIN ACCIDENT**

In Andhra Pradesh, four Intermediate students were killed and another was injured after they were hit by the Rajya Rani Express near Ravivalasa in Tekkali mandal of Srikakulam district today. The students were reportedly walking along the railway track when the accident occurred. The injured person has been shifted to Tekkali hospital for treatment.

Union Civil Aviation Minister K. Ram Mohan Naidu expressed deep shock over the incident. He enquired about the accident with railway and revenue officials and conveyed his condolences to the families of the deceased. He also directed the officials to ensure better medical treatment for the injured person.